# లేఖనాలను అన్వయించడం గురించి ఎందుకు ఆలోచించాలి?

ఈ అధ్యయనం అవసరమా? మన జీవితంలో వాక్యాన్ని సరిగా అన్వయించడం గురించి మనం ఎందుకు నేర్చుకోవాలి?

### ప్రజలు వాక్యాన్ని తమ జీవితాలకు అన్వయించుకోకుండానే చదువుతుంటారు

వాక్యాన్ని చదువువారు, "ఇది నాకు ఎలా అన్వయించబడుతుంది?" అని ఆలోచించాలని బైబిలు విశ్వాసులు భావిస్తారు. అయితే సత్యమేమంటే కొంతమంది వేదాంతులు కూడ వాక్యాన్ని తమకు అన్వయించుకునే పని చేయరు. ఇతర వేదాంతులకు కెమిస్ట్రీ సైకాలజీ, చరిత్ర ఎలా అధ్యయన భాగాలో, అదేవిధంగా వీరికి కూడ వాక్యం అనేది ఒక అధ్యయన భాగం. వీరు వాక్యాన్ని కాకుండా, వాక్యం వెనుకనున్న గ్రంథాలు చరిత్ర మూలాలు, వాక్య సంఘటనలకు సంబంధించిన చారిత్రక సంఘటన నిరూపణల మీద దృష్టిపెడుతుంటారు. దాని ఫలితంగా వారు జీవిత కాలమంతా వాక్యాన్ని చదివినా, "ఇది నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?" అన్న ప్రశ్నను వేసుకోరు. వారి విషయంలో వాక్యంనుండి అన్వయించుకొనడమే. రోమీయులు, బబులోనీయులు, ఐగుప్తీయులు, గ్రీకుల పురాతన పురాణాల్లోలాగే ఇది కూడా ఉంటుంది.

వాక్యాన్ని మనకు ఏవిధంగా అన్వయించుకోవాలి అన్న విషయాన్ని చదువుతున్నప్పుడు బైబిలు ఇతర పురాణ గ్రంథాలకంటే అత్యున్నతమైనదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. "మీరు వినువారు మాత్రమే గాక వాక్య ప్రకారము ప్రవర్తించువారైయుండాలి" (యాకోబు 1:22) అన్న విషయాన్ని గుర్తెరిగేలా చేయాలి.

### వాక్యాన్ని నవీన జీవితానికి అన్వయించువారు అన్వయించడంలో తప్పులు చేస్తుంటారు

కొంతమంది వాక్యాన్ని తమ జీవితాలకు అన్వయించునప్పుడు తక్కువగానో లేదా ఎక్కువగానో అన్వయించే తప్పు చేస్తుంటారు. పాఠకులు వాక్యాన్ని వ్యాఖ్యానించేటప్పుడు అందులోని సాధారణ సూత్రములు లేదా అందులోని ప్రతి వాక్యభాగం ప్రత్యక్షంగా అన్వయించబడునట్లు వ్యాఖ్యానిస్తుంటారు.

### అనేకమంది కేవలం సాధారణ సూత్రములనే అన్వయిస్తుంటారు

ఎక్కువమంది చేసే తప్పేమిటంటే, ఈనాడు వాక్యం అందరికీ సాధారణంగా అన్వయించబడుతుందని, అందులోని ప్రత్యేకమైన బోధన ఏదియూ ఈనాటి పాఠకులకు ప్రత్యక్షంగా అన్వయించబడదు అని వారు నమ్ముతుంటారు. ఇటువంటి వ్యాఖ్యానకర్తలు కొన్ని సిద్ధాంతాలను అనగా దేవుడున్నాడని, యేసు క్రీస్తు ఒక గొప్ప వ్యక్తియని, ప్రజలు "మంచిగా" ఉండాలని ఒకరికొకరు ఉపకారం చేసుకోవాలని నమ్ముతుంటారు. అయితే వారు ఇతర వాక్య బోధనలను తిరస్కరిస్తుంటారు. వారు వ్యక్తిగత దేవునియందు, వాక్యంలోని అద్భుతాలయందు,

నిత్య శిక్ష గురించి నమ్మరు.

ఇందులోనున్న సమస్య ఏమంటే, ఈ విద్యార్థి తనకు ఏ సత్యాలు అన్వయింప బడతాయనుకుంటాడో వాటినే ఎన్నుకుంటాడు. "ఇతరులు మీకు ఎంచేయాలని కోరుకుంటారో దానినే మీరు వారికి చేయండి"[1] అన్నదానిని ఆజ్ఞగా స్వీకరించి, ఒకరినొకరు ప్రేమింపవలెనన్నదానికి బాధ్యతగా ఎంచుతాడు. అయితే అతడు రక్షించబడుటకు యేసు మాత్రమే మార్గం (అపొస్తలుల కార్యములు 4:12; యోహాను 14:6), యేసు దైవత్వం (యోహాను 8:24), దేవుడు ప్రేమామయుడైనట్లే ఆయన ఉగ్రతను కూడా యిస్తాడు అన్నవాటిని తృణీకరిస్తారు. వాక్యంలోని ఒక సిద్ధాంతాన్ని అంగీకరించునప్పుడు మరోదాన్ని ఎలా తృణీకరించగలము? ఇందుకు సరైన సమాధానమేమంటే, వ్యాఖ్యానకర్తకు కొన్ని సిద్ధాంతాలు ఆమోదకరంగా మరికొన్ని అంగీకరించలేని విధంగా ఉంటాయి. ఈ విధంగా ఒక వాక్య సిద్ధాంతాన్ని అంగీకరించాలా వద్దా అనేది ఆ వ్యక్తి మీదనే ఆధారపడియుంటుంది.

ఇటువంటి విధానం పరస్పర విరుద్ధమైనది. దేవుడు ప్రేమ చూపించువాడు అని చెప్పే బైబిలు ఆయన ఉగ్రతను చూపిస్తాడని చెప్తుంది. మనం ఒక సత్యాన్ని అంగీకరించి మరో సత్యాన్ని వ్యతిరేకించలేము.

### మరికొంతమంది ప్రతి విషయం ప్రత్యక్షంగా అన్వయించబడుతుందని చెప్తారు

మరియొక తప్పు ఏమంటే, బైబిలులోని ప్రతి విషయం ఈనాటి ప్రజలకు ప్రత్యక్షంగా అన్వయించబడుతుందని చెప్పడం. ఈ వాదనలో ఒక పాఠకుడు బైబిలును తెరచి అందులోని సందేశాన్ని తనకు ప్రత్యక్షంగా అన్వయించుకుంటాడు. ఆ విధంగా చేస్తే ఏం జరుగుతుందన్న విషయమై ఒక అప్రమాణమైన కథ యిలా చెప్తుంది:

> ఒక వ్యక్తి తన జీవితం గురించి వాక్యం ఏం చెప్తుందన్న విషయమై బైబిలును తెరచి తనవేలు ఎక్కడ పెడితే అదే తనకు మార్గదర్శం అనుకున్నాడు. అతడు మొదటిసారి తీసినప్పుడు, "యూదా పోయి ఉరి పెట్టుకొనెను" అన్న వాక్యం వచ్చింది. అందుకు తృప్తి చెందక మరోసారి తీసినప్పుడు "పోయి నీవును అలాగే చేయుము" అన్న వాక్యం వచ్చింది. మూడోసారి ప్రయత్నించగా, "నీవు చేయవలసినది, త్వరగా చేయుము" అన్న వాక్యం వచ్చింది.[2]

వాక్యమును అనాలోచితముగా మన జీవితములకు అన్వయించుకుంటే, దాని ఫలితం యిలానే ఉంటుంది. బైబిల్లోనున్న ప్రతి విషయం మన జీవితాలకు ప్రత్యక్షంగా అన్వయించబడుతుందనుకుంటే వాక్య అన్వయింపు తప్పుగానుంటుంది. దేవుని వాగ్దానాన్ని పరీక్షించుటకు గిద్యోను గొఱ్ఱెబొచ్చునుపయోగించాడు (న్యాయాధిపతులు 6:36-40), అయితే మనమూ ఆయన చిత్తాన్ని పరీక్షించుటకు గొఱ్ఱెబొచ్చును ఉపయోగించవలెనని ఆయన చెప్పలేదు. ఓడ కట్టుమని దేవుడు నోవహుతో చెప్పాడు (ఆదికాండము 6:14), అలాగే తన ఏకైక కుమారున్ని బలిగా అర్పించమని దేవుడు అబ్రహామును కోరాడు (ఆదికాండము 22:2). అయితే దేవుడు ఈనాడు ఓడ కట్టమని, కుమారులను అర్పించమని ఎవర్నీ కోరడంలేదు.

బైబిల్లోనున్న ప్రతి విషయం ఈనాడు మనకు ప్రత్యక్షంగా అన్వయించబడుతుందని చెప్పడం పరస్పర విరుద్ధమైనది, "గొఱ్ఱెబొచ్చునుపయోగించడం" గురించి చెప్పునప్పుడు వారు నిజమైనది ఉంచరుగాని, వాక్య మాదిరికి సమానమైన దానినుంచుతారు. వీరెవరూ ఓడను కట్టరు, లేదా దేవుడు అడుగుతున్నాడని తమ పిల్లలను బలిగా అర్పించరు.

వాక్యంలోని మాదిరి మరియు ఆజ్ఞలు వీరికి నిర్హేతుకమైనవి. సిద్ధాంతపరంగా, వాక్యంలోని ప్రతిదీ అన్వయించదగ్గదే అయినా, వాక్యంలోని దేనికి లోబడియుండాలన్నది వారి భావనలు, ఆలోచనల మీద ఆధారపడియుంటుంది. ఇంతకు ముందు చూసినట్లే, ఒక వాక్యభాగం ఇస్తున్న ఆజ్ఞ లోబడదగ్గదా లేదా ఆ వాక్య భాగం యిస్తున్న మాదిరి అనుసరింపదగ్గదా అన్నది వారి నిర్ణయం మీదనే ఆధారపడియుంటుంది.

**పరిష్కారం: వివేచనను కలిగించే సూత్రాలను కనుగొనడం**

ఈ రెండు తప్పులను అధిగమించేందుకు, మన జీవితంలో ఏ సూత్రాలు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అన్వయించబడతాయో వివేచించే వాక్యం మరియు తత్వ సూత్రాలను బైబిలులో కనుగొనాలి. ఈ సూత్రాలను కనుగొనడం వ్యాఖ్యాన శాస్త్రం మరియు ఈ పాఠాల లక్ష్యం.

## ఈనాడు మనకు లేఖనాలు ఏవిధంగా అన్వయించబడతాయో చూడడం కొన్నిసార్లు కష్టతరంగా ఉంటుంది

అన్వయింపు అనేది కష్టతరమే! ఎందుకిలా? ఇందుకు అనేక కారణాలు కనబడుతున్నాయి.

(1) కొన్నిసార్లు వాక్యభాగం మొదటి పాఠకులకు ఏ అర్థానిచ్చిందో గ్రహించడం కష్టం. ఈనాటి పాఠకులు, మొదటి పాఠకుల మధ్య కాలం, భాష. ప్రాంతం, ఆచారాలు, సంస్కృతి బోధలున్నాయి. కాబట్టి దైవావేశిత గ్రంథకర్త మొదటి పాఠకులకు ఏ అర్థంతో వాక్యాన్ని వ్రాసియున్నాడో కొంతవరకు మాటగానే ఉంటుంది. అటువంటప్పుడు ఆ వాక్యభాగాన్ని ఈనాటి పాఠకులకు అన్వయించడం మరింత కష్టంగా ఉంటుంది.

(2) ఒక వాక్యభాగం మొదటి పాఠకులకు ఏ అర్థానిచ్చిందో తెలుసుకున్నాగాని, మన పరిస్థితులు వారికంటె ఎన్నో విధాలుగా వ్యత్యాసంగా ఉంటాయి అప్పుడు ఒక క్రొత్త ప్రశ్న కలుగుతుంది: వారి పరిస్థితులు మనకంటే భిన్నంగా ఉన్నాయి కాబట్టి దైవావేశిత గ్రంథకర్తలు వారికి చెప్పిన విషయాలు ఈనాటి సంఘానికీ మనకూ ప్రత్యక్షంగా అన్వయించబడతాయా?

(3) అంతేగాకుండా మొదటి శతాబ్దపు సంఘంలో చోటుచేసుకొన్న ప్రశ్నలు ఇప్పుడు కనబడుతున్నాయి. అప్పటివారికి ఎదురుకాని సమస్యలను సాంకేతికత ఇప్పుడు మనకు అందిస్తుంది.

(4) వ్యక్తులు మరియు గుంపులు వాక్యాన్ని తమ ముందు ఆలోచనలతో మరియు తమ భావములతో సమీపిస్తారు. ఆ భావముల వెలుగులో వారు వాక్యాన్ని వ్యాఖ్యానిస్తారు. వాక్యం వైపు తిరిగే ప్రతి వ్యక్తి కూడా “ఇది నాకు ఎలా అన్వయించబడుతుంది?” అని ప్రశ్నించాలి. కొన్నిసార్లు, యిలా అడిగేవారు తమ సొంత అభిప్రాయాలు, సిద్ధాంతాలతో వాక్య పరిశోధన చేస్తుంటారు. ఆ భావముల ప్రకారంగానే లేఖనాలను అతడు అన్వయించుకుంటాడు.

వాక్యాన్ని అన్వయించడం అనేది కష్టతరం అంటే అది అసాధ్యం అని అర్థంకాదు. సరిగా అన్వయించడంలోనున్న కష్టాలను అధిగమించుటకు సరైన మార్గదర్శకాలు ఉపయోగపడతాయి. ఇందులోని కష్టం మనలను వాక్యంనుండి అన్వయింపును గ్రహించకుండా

త్రిప్పివేయకుండగలిగేలా యుండాలి. మనం వాక్యాన్ని నమ్ముతాము కాబట్టి దాన్ని మన జీవితంలో అన్వయించుకునేందుకు మనల్ని మనం సమర్పించుకోవాలి. సాధ్యమైనంతవరకు దాని ప్రకారం నడుచుకోవాలి.

## మన జీవితంలోని ప్రతి ప్రాంతంలోనూ మార్గదర్శకంగా నుండుటకు బైబిలు ఉద్దేశించబడింది

పౌలు దీన్ని యిలా చెప్తున్నాడు: "దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమోతి 3:16, 17). లేఖనమంతయు దైవావేశితమైనదని, దేవుని చేత ప్రేరేపించబడినది అనగా దీని మూలం దేవుడేనని దైవావేశితమైనది పౌలు చెప్తున్నాడు. ఆయన వాక్యం పరిపూర్ణమైనది దాని ద్వారా మన ఆత్మీయ అవసరతలు తీరుతున్నాయి. ప్రత్యేకించి, మన జీవితంలోని ప్రతి ప్రాంతంలోనూ వాక్యమే మార్గదర్శకం.[3]

### వేదాంత శాస్త్రంలో మన మార్గదర్శకం

వేదాంతములో బైబిలే మన మార్గదర్శకం, *అంటే, దేవుని గురించి మనం ఏం నమ్మాలి. దేవుని విషయంలో ఖచ్చిత విషయాలను తెలుసుకోవడానికి బైబిలే ఆధారం*. దేవున్ని సంతోషపర్చుటకు మనం కొన్ని సత్యాలను నమ్మాలి (చూడండి హెబ్రీయులకు 11:6; యోహాను 8:24). వాక్యం అనేది, మనష్యులచేత వ్రాయబడిన వ్యాఖ్యాన ప్రమాణం కాదు గాని – రక్షించబడుటకు మనం ఏం నమ్మాలి, ఏం చేయాలి అని చెప్పే ఆధారం.

దేవుని గురించి వాక్యం ఖచ్చితంగా యిలా చెప్తుందని నిర్ధారించడం సుళువు కాదు, దేవునిలో యేసు మరియు పరిశుద్ధాత్ముడు దేవత్వంలో భాగస్థులైయున్నందున దేవుడు "ఒక్కడై" ఎలా ఉన్నాడు (ఎఫెసీయులకు 4:6), ఈ ప్రశ్నల విషయమై మొదటి శతాబ్దముల కాలంలో విశ్వాసులు ఎంత గందరగోళంలో పడ్డారో సంఘ చరిత్ర చెప్తుంది. ఈ నాటికికూడా వేదాంత శాస్త్ర విషయమై వాక్య బోధకుల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి.[4] వాక్యాన్ని అన్వయించే ఆసక్తియున్న వాక్య విద్యార్థి "ఈ వాక్య భాగం (లేదా బైబిలు మొత్తం) నేను ఏం నమ్మాలన్న విషయమై ఏం బోధిస్తుంది?" అని ప్రశ్నించుకోవాలి.

### మన దినవారీ జీవితంలో మన మార్గదర్శకం

*మనం దేవుని ఎదుట ఎలా జీవించాలన్న విషయమై బైబిలే మనకు మార్గదర్శకం.* "ప్రతి సత్కార్యం నిమిత్తం" (2 తిమోతి 3:17) మనలను ప్రోత్సహిస్తూ నైతికత విధివిధానాల విషయంలో బైబిలే మనకు మార్గనిర్దేశకం చేస్తుంది. పనిలోనూ, విశ్రాంతిలోనూ, వ్యాపారంలోనూ, సమాజంలోనూ, ఇంటిలోనూ మనం ఎలా ఉండాలన్న విషయమై వాక్యాన్ని సంప్రదించవచ్చు. మన క్రైస్తవ జీవితంలో వాక్యం మనకు మార్గోపదేశముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు.

నైతికత, విధివిధానాలు, క్రైస్తవ జీవితంలో మన వ్యాఖ్యానంలో సమస్యలను ఎదుర్కొంటాము. మనం బానిసత్వపు కాలంలో లేనప్పుడు, బానిసత్వం గురించి తెలియనప్పుడు మనం బానిస, యజమాని సంబంధ వాక్యభాగాలను ఎలా వ్యాఖ్యానిస్తాము?

మనం ప్రజాస్వామ్య కాలంలో ఉండగా రాజు మరియు రాచరిక సంబంధ వాక్యాన్ని ఎలా అన్వయించగలము? ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న నైతిక సంబంధ ప్రశ్నలు బైబిలు కాలంలో ఇంకనూ ప్రవేశించియుండలేదు. ఇప్పుడు శాస్త్రవేత్తలు క్లోనింగ్ ద్వారా ప్రతిసృష్టి చేసే పనులోనున్నారు. ఈ విషయమై వాక్యం ఏమైనా చెప్తుందా?

**మతాచారాలలో మన మార్గదర్శకం**

క్రైస్తవుడు అనుసరిస్తున్న, ప్రతి విషయం మత విషయంగా లెక్కింపబడుతుండగా, "మతాచారాలు" అన్న పదాన్ని ఆరాధనలో ప్రత్యేకించి ఆరాధనలో స్తుతి, దేవునికి లోబడి యుండడం అను విషయంలో చూద్దాము. "నైతిక ప్రశ్నలు" అనేవి మనం ఇతరులతో కలిసి ఉండే పద్ధతులు, సంబంధాలను గురించినవి. ఇతరులకు మన ప్రేమను ఎలా చూపించాలన్న విషయాన్ని బైబిలు చెప్తుంది. "మతపర ప్రశ్నలు" అనేవి దేవునితో మన సంబంధం, మన ప్రేమను ఆయనకు ఎలా చూపించాలన్న విషయానికి సంబంధించినవి. *దేవుని విషయంలో మనం ఎలా నడుచుకోవాలన్న విషయమై వాక్యమే మనకు మార్గదర్శకం.*

మతం విషయంలో అన్ని విధాలా బైబిలు మార్గదర్శకంగా ఉంటుందా అని కొంతమంది సందేహిస్తున్నారు. వారి ప్రకారం, ఇతరుల విషయంలో ఎలా ఉండాలి, అనుదిన జీవితంలో ఎలా నడుచుకోవాలి అన్న విషయంలో వాక్యం దిశానిర్దేశం చేస్తుంది. అయితే, మతాచారుల విషయంలో అనగా సంఘం, బాప్తిస్మం, ప్రభువు బల్ల మరియు ఆరాధనల విషయంలో ఇది అసంబద్ధముగా ఉంటుంది. అయితే వీరు వీటి విషయంలో ఒక శాఖపర సంఘానికి చెందినవారైతే వీరు అసంబద్ధంగా ఉంటారు. వీరు వేరు విధ బాప్తిస్మం, ప్రభువు భోజనం, ఆరాధనలో అనుసరిస్తారు. వీరు తమ సంఘం మొదటి శతాబ్దపు సంఘంగా ఉండుటను అంగీకరించకపోయినా, వారి మతాచారాలకు బైబిలే ఆధారం అని నమ్ముతారు.

నిజానికి, ప్రతి క్రైస్తవ మతశాఖవారు తమ ఆచారాలను సమర్ధించుకునేందుకు వాక్యాన్ని చూపిస్తారు. ఈ విధంగా, మన అనుదిన జీవితానికి బైబిలు ఆధారం అని చెప్పడమే గాకుండ, ఎలా ఆరాధించాలి, సంఘంలో ఎలా దేవున్ని సేవించాలి అన్న విషయమై కూడా బైబిలునే ఆధారంగా చెప్తారు.

**సారాంశం**

దేవుని గురించి మనం ఏం నమ్ముతున్నామన్న విషయమై, దేవుని ఎదుట మనం ఎలా జీవించాలన్న విషయమై, దేవునికి మనం ఎలా ఉండాలన్నవిషయమై బైబిలే మనకు ఆధారం కాబట్టి ఈ మూడింటిలో వాక్యాన్ని ఎలా అన్వయించాలన్న ప్రశ్నకు జాగ్రత్తగా బదులివ్వాలి.

## వాక్యాన్ని అర్థం చేసుకొనుటకూ, దానికి లోబడదానికీ బైబిలు వ్రాయబడింది

అనేకమంది ఆలోచనలకు భిన్నంగా బైబిలు కేవలం అర్థం చేసుకోవడానికే గాక దానికి లోబడడానికే ఉద్దేశించబడినది. ఈ వ్యాఖ్యను బలపరచే వాక్యభాగాలు అనేకం ఉన్నాయి.

పాత నిబంధనలో మోషే ఈ మాటలు చెప్పాడు: "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిననుసరించి నడుచుకొనునట్లు బయలు పరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియు

నగునని చెప్పుదురు" (ద్వితీయోపదేశకాండము 29:29). ఇశ్రాయేలు ధర్మశాస్త్రమునకు లోబడుతుందని దాన్ని అనుసరిస్తారని దేవుడు వారికి దాన్ని అందించాడు. ఇది పాత నిబంధనలోనుండగా, ఆ పాత నిబంధన ఈనాటి ప్రజలకు సంబంధించి లేదు కాబట్టి, ఇది ఆయన బయలుపరచబడిన చిత్తము మీద దేవుని వైఖరిని స్పష్టం చేస్తుంది. ధర్మశాస్త్రమునకు లోబడుటకే ఆయన దాన్ని ఇచ్చియుంటే, క్రొత్త నిబంధనలో కూడా లోబడేందుకు దేవుడు బయలుపరచి ఉంటాడని మనం నమ్మలేమా?

దేవుని చిత్తం జరిగించువారే దేవుని రాజ్యములో ప్రవేశించగలరని మత్తయి 7:21 యేసు స్పష్టం చేశారు. తరువాత 24 నుండి 27 వచనాల్లో యిలా చెప్తున్నారు,

> కాబట్టి యీ నా మాటలు విని వాటిచొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలువచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు. మరియు యీ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటిమీద కొట్టెను, అప్పుడది కూలబడెను; దాని పాటు గొప్పదని చెప్పెను.

యేసు మాటలు విని వాటి చొప్పున "చేయు ప్రతివాడును" బుద్ధిమంతుడు. అయితే, ఆయన మాటలు విని వాటిని అనుసరించనివారు బుద్ధిహీనులు. యేసు చెప్పినది వినడం లేదా తెలుసుకోవడం. వాక్యాన్ని వినడం చాలదు కానీ, ఆయన చెప్పినది, వాక్యం చెప్పినది; అనుసరించడం, చేయడం ముఖ్యం!

ప్రకటన గ్రంథం అర్థంచేసుకోవడానికి కొంచెం కష్టంగానే ఉన్నా, దాన్ని చదువువారు, విని చేయువారిని గురించిన ధన్యతను అది అందిస్తుంది (ప్రకటన 1:3).

యాకోబు యిలా చెప్తున్నాడు,

> అందుచేత సమస్త కల్మషమును, విఱ్ఱవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునైయుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపనివాడైతే, వాడు అద్దములో తన సహజముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవునుగదా అయితే స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక, క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును (యాకోబు 1:21–25).

ఎవరైతే "మేము విన్నాం, తెలుసుకున్నాం, నమ్మాము, అంతకంటే దేవుడు ఇంకేం కోరుకుంటాడు" అని అంటారో వారినుద్దేశించి యాకోబు వ్రాస్తున్నట్లున్నాడు. ఇందుకు సమాధానమిమ్ము. "వినడం, తెలుసుకోడం మాత్రం చాలదు, నమ్మడం మాత్రం చాలదు, దేవున్ని సంతోషపరచాలంటే ఆయన ఏం చేయమంటున్నాడో అది చేయాలి" అని అంటున్నాడు.

మనం వాక్యాన్ని చదవడం మాత్రమే గాకుండా, అది మొదటి పాఠకులకు ఏ అర్థాన్నిచ్చిందో చూడడమేగాకుండా, దేవుడు ఈనాటి క్రైస్తవులకు ఏం చెప్తున్నాడో కూడా

చూడాలి అని వాక్యభాగములన్నియు చెప్తున్నాయి. బైబిలు దైవావేశితమని, దాని గురించి అది చెప్తున్న విషయాన్ని మనం నమ్మితే, మనకింక వేరే మార్గం ఉండదు: *మనం రక్షింపబడుటకు ఆయన్ను సేవించుటకు మనం ఏం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడో తెలుసుకునేందుకు వాక్యాన్ని తప్పనిసరిగా చదవాల్సిందే.*

## ముగింపు

తప్పుగా అన్వయించే ప్రమాదం ఉంది అన్న హెచ్చరికతో ఈ అధ్యాయాన్ని ముగిస్తున్నాము. సరిగా అన్వయించడం అవసరం. మన సిద్ధాంతాలు, అనుదిన వ్యాపకం, మతాచారముల ప్రకారం లేఖనాలను తప్పుగా అన్వయిస్తూ మనమీద మనమే దేవుని ఉగ్రతను తెప్పించుకున్నవారమౌతాము. సరిగా అన్వయించడం అనేది ఒక ఆలోచన కాదు, అవసరం. తద్వారా "మన పిలుపును, ఏర్పాటును నిశ్చయంచేసుకోగలం" (2 పేతురు 1:10).

---

సూచనలు

[1]మత్తయి 7:12. [2]మత్తయి 27:5; లూకా 10:37; యోహాను 13:27 (KJV). ఈ కథ అనేక అనువాదాలలో చెప్పబడింది. ఇది వీరినుండి తీసుకోబడింది John P. Burgess, *Why Scripture Matters: Reading the Bible in a Time of Church Conflict* (Louisville: Westminster John Knox Press, 1998). [3]ఇక్కడ ఇయ్యబడిన మూడు విభజనల విధం స్వచ్ఛంధమైనది. ఉదాహరణకు, ప్రజలపట్ల మన వైఖరి దేవునిపట్ల మన ప్రేమకు సూచన. ఈ విషయాలు ఈనాడు వాక్యాన్ని మన జీవితంలో అన్వయించేందుకు ఉపయుక్తంగా ఉంటాయి. బైబిలు కూడ మన మతాచారాల విషయంలో ఏం నమ్మాలి, ఎలా ఉండాలి, ఏం చేయాలి అన్న విషయాలను నేర్చుకుంటాము. ఈ పాఠంలోని అనేక విషయాలు ఈ మూడింటి మీదనే ఎక్కువగా దృష్టిస్తాయి. [4]కొన్ని క్రైస్తవ గుంపులు ఈనాడు దేవుడు, క్రీస్తును గురించి వాక్య వ్యతిరేక సిద్ధాంతాలను బోధిస్తున్నారు.